# పాపం ఆంజనేయులు



## తోలేటి జగన్మోహనరావు

ఏ రామాంజనేయ యుద్ధం నాటకమైనా వేస్తే మేకప్పు లేకుండా ఆంజనేయుని పోర్షనుకి స్టేజిమీదకు ఎక్కించెయ్యొచ్చు పెళ్ళికొడుకుని ఉద్యోగంకూడా అంతంత మాత్రమే నెలకు నాలుగైదు వందలు వస్తుంది ఆస్థిపాస్తులూ లేవు ఏ విధంగా చూసినా గొప్ప సంబంధం కాదుకాని పాతికవేలు ఎలా అడుగుతున్నారో చలపతికి అర్థంకావడం లేదు

వాళ్ళు అడిగితే అడిగారు, వాళ్ళడిగిన వెంటనే, ఆ కుటుంబ వ్యవహారాలన్నీ చూసిన తర్వాత బుచ్చిరాజు ఎందుకు లేచిపోవడంలేదో అసలు అర్థంకాలేదు

“విజయనగరం నుంచి ముప్పయివేలిస్తానని వచ్చారబ్బాయ్ కాని మాకాసైడు చేసుకునే ఉద్దేశంలేదు మనవాళ్ళు, మాతో కలిసి పోయేవాళ్ళు కావాలనుకుంటున్నాం, కొంచెం తక్కువైనా,” అంది పెళ్ళికొడుకు తల్లి

“బాగా చెప్పారు అత్తయ్యగారూ! వెధవ డబ్బు ఇవాళ సంపాదిస్తాం, రేపు తగలబెడతాం! డబ్బు ముఖ్యమా ఏమిటి? సంప్రదాయాలు చూడాలి మంచిచెడ్డలు అన్నీ చూసుకోవాలి మా అమ్మాయి సుఖపడాలి మా సంబంధం చేసుకున్నందుకు మీరు సంతోషంగా ఉండాలి”

పాతికవేలకి ఒప్పేసుకున్నట్టనుకుని పెళ్ళి కొడుకు అక్కగారు, పెద్ద ఆడపడుచు, రుసరుస లాడింది

“మొన్న ప్రకాశంగారి తమ్ముడికిచ్చారు పాతికవేలు మనవాడి కాలిగోటికి కూడా పోలదు పైగా కొత్త సైకిలు, వాచీకూడా ఇచ్చారు మొదటి పండక్కి తీసుకెళ్ళి,” అంది

“దానికేముందమ్మా! సైకిలూ, వాచీ, అచ్చట ముచ్చట మేం తీర్చమా! నాకున్నది ఒకే ఒక చెల్లెలు అది సంతోషంగా ఉండడమే కావాలి,” అన్నాడు బుచ్చిరాజు

‘ఏం తీరుస్తావు నీ బొంద,’ అని మనసులో అనుకుని, “ఒరే బుచ్చీ! ఒకసారిలా వస్తావా” అని స్నేహితుణ్ణి చెయ్యి పట్టుకుని లేపి బయటికి ఈడ్చుకెళ్ళాడు చలపతి



చలపతి కంగారు చూసి నవ్వొచ్చింది బుచ్చికి

“కంగారు పడకు గురూ”

“ఏం కంగారు పడకు? నువ్వు వాగుతున్న దేమిటో నీకు తెలుస్తోందా? పాతికవేలు, సైకిలూ, వాచీ, గాడిదగుడ్డూ—ఎలా ఇస్తావు?”

“ఎవరిస్తారు?”

“నువ్వంటున్నావుకదా.”

“అంటున్నానుకాని ఇవ్వను అసలు చస్తే ఇలాంటి కోతి సంబంధం చెయ్యను”

“మరి?” చలపతి తెల్లబోయాడు చేసుకోనిదానికి ఈ బేరసారాలెందుకో చలపతికి అర్థంకాలేదు

“ఎందుకంటే వాళ్ళకొక గుణపాఠం నేర్పాలి”

“ఎలా?”

“ఎలాగంటే ”

చలపతి చెవిలో రహస్యంగా తన ప్లాను వివరించి చెప్పాడు బుచ్చిరాజు అంతా విని “హరి పిడుగా! నీ బుర్రలో ఎన్ని ఆలోచనలురా! హడలి చచ్చాను,” అని నవ్వాడు చలపతి బుచ్చి భుజంమీద ఓ చరుపు చరిచి

రహస్య సమాలోచనల తర్వాత నవ్వుతూ తిరిగి హాలులోకి వస్తున్న బుచ్చిరాజుని, చలపతిని చూసి పెళ్ళికొడుకు ఆంజనేయులు ఇంకొంచెం పైకెగిరాడు తోకమూడించి

“నాకు వెధవ సైకిలు అక్కర్లేదు స్కూటరు కావాలి”

“దానికేముందబ్బాయ్! నా స్కూటరు తీసుకో నేనెలాగూ దాన్ని నడపలేకపోతున్నాను”

“మావాడికి డొక్కు స్కూటరేం అక్కర్లేదు” అంది రెండో ఆడపడుచు

“పోనీరా బుచ్చి కొత్త స్కూటరే కొను తప్పుతుందా బావగారు అడిగినప్పుడు” అన్నాడు చలపతి బుచ్చికేసి తిరిగి

ఆ వరస కలిసేటప్పటికి సంబంధం నిశ్చయమైనట్టే అనిపించింది అందరికీ

“మావయ్యగారు ఏవీ మాట్లాడటంలేదు,” అన్నాడు బుచ్చి పడక కుర్చీలో కూర్చుని సంభాషణ వింటున్న మావయ్యగారికేసి తిరిగి

మావయ్యగారికి అత్తయ్యగార్ని చేసుకున్నప్పట్నుంచీ వినే అలవాటేకాని మాట్లాడే అలవాటు తప్పిపోయింది

అంచేత ఇబ్బందిగా కుర్చీలో కదిలి, “నాదేవుంది? అంతా ఆవిడిష్టం,” అన్నారు.

“పెళ్ళి ఘనంగా జరిపించాలి ఏదో దరిద్రుల పెళ్ళి చేసినట్టు తుప్పటుప్పమనిపిస్తే కుదరదు ఆరుగురు ఆడబడుచులకి స్టీలు బిందెలు, లాంఛనాలూ ఇవ్వాలి,” అంటూ అత్తగారు లిస్టు చదివింది

“అత్తయ్యగారూ! నాకున్నది ఒకే ఒక చెల్లెలు ఈ సంబంధం నాకు నచ్చింది నాకు నచ్చితే నా చెల్లెకి నచ్చినట్లే అది నా మాట కాదనదు నిజం చెప్పాలంటే అది ఈనాటి పిల్ల కాదు”

“మా వాడూ అంతే”

“చూస్తేనే తెలుస్తోంది అత్తయ్యగారూ! నేనదేవిటంటే ”

“ఒరే బుచ్చీ, ఆ పొలం సంగతి కూడా తేల్చేసై”

“ఓర్నీ చూశావా, మర్చేపోయాను మరో మాట అత్తయ్యగారూ నాన్న పోయేముందు దానిపేర రెండెకరాలు రాశాడు ఇప్పుడు ఎకరం ఎంతలేదన్నా ఇరవైవేలకు ఉండొచ్చు పొలం అమ్మి డబ్బు ఇవ్వమంటారా? లేక పొలం అలా దానిపేరనే ఉంచమంటారా? మీరెలా చెబితే అలాగే చేస్తాను,” అన్నాడు బుచ్చి వినయంగా చేతులు కట్టుకుని

“డబ్బు, డబ్బు, డబ్బు,” అంది అత్తయ్యగారు గాలిలో తేలిపోకుండా అతికష్టం మీద కాళ్ళు నేలకి తొక్కి ఉంచి

“అయితే అమ్మాయిని చూసుకోడానికి వచ్చేవారం రండి చూడడం అనేది లాంఛనమే అనుకోండి,” అని చెప్పి అందరికీ వినయంగా నమస్కరించి, బావగారికి షేక్ హాండిచ్చి బయటకు నడిచాడు బుచ్చి

నవ్వు ఆపుకుంటూ తలవంచుకుని బుచ్చి వెనకాలే నడిచాడు చలపతి

గుమ్మందాకా మాత్రమే వచ్చి వెనక్కు వెళ్ళిపోయారు మగపెళ్ళివారు

నాలుగైదు రోజుల తర్వాత ఓ సుదినాన ఆంజనేయులు అండ్ కంపెనీ పెళ్ళికూతుర్ని చూసుకోడానికి విచ్చేశారు బుచ్చిరాజు, చలపతి ఎదురువెళ్ళి సగౌరవంగా మందనంతా లోనికి తీసుకువచ్చారు

పెళ్ళికొడుకు స్టైలుగా కుర్చీలో కాలుమీద కాలు వేసుకు కూర్చున్నాడు, మూతి బిగించి కిటికీలోంచి జామచెట్టు కొమ్మలు చూస్తూ

కాఫీలు అయిన తర్వాత పెళ్ళికూతురుని తీసుకు వచ్చి కూర్చోబెట్టారు

బుచ్చిరాజు చెల్లెలు గొప్ప అందకత్తె వంచిన తల ఎత్తకుండా ఓరకంట చూసేసరికి ఆంజనేయులు జామచెట్టు మీదకు ఒక్క ఎగురు

ఎగిరి కొమ్మ మీంచి కొమ్మకు దూకుతూ కిచకిచ లాడబోతుండగా, కళ్ళతోనే కుర్చీలోకి దింపేసింది తల్లి అంజనీదేవి

తర్వాత చదువు సంధ్యలూ, వివరాలన్నీ అడిగారు అత్తగారూ, ఆడపడుచులు వాళ్ళకు సంగీతం రాకపోయినా ఓ పాట పాడించి పెళ్ళి కూతురి సంగీత పరిజ్ఞానాన్ని అంచనా వేశారు

అంతా అయిన తర్వాత, ''మేం వెళ్ళి ఉత్తరం రాస్తాం'' అంది అత్తగారు

''ఉత్తరం రాయడానికేముంది అత్తయ్యగారూ! అన్ని విషయాలూ ముందే నిక్కచ్చిగా మాట్లాడుకున్నాం గదా! అమ్మాయి నచ్చిందో లేదో ఓ మాట చెబితే మా ఏర్పాట్లు మేం మొదలు పెడతాం'' అన్నాడు బుచ్చిరాజు

''ఎంతైనా ఒకే ఒక చెల్లెలు గదా,'' అన్నాడు చలపతి

''కొంచెం టైముంటే కాని ఘనంగా చెయ్యడానికి వీలుండదు అత్తయ్యగారూ''

అత్తగారు బుచ్చిరాజుకేసి ఒకసారి చూసి, కొంచెం ఆలోచించి, కూతుళ్ళకేసి తిరిగి, వారితో కళ్ళతోనే సంప్రదించి, ''ఏరా నీకు నచ్చినట్లేనా,'' అని కొడుకు నడిగింది

''ఏదో ఫ ర వా లే దు లే'' అన్నాడు ఆంజనేయులు

''అయితే అంతా నిశ్చయమైనట్లేనా'' బుచ్చిరాజు చేతులు నలుపుకుంటూ అడిగాడు

''నిశ్చయమైనట్లే ఉంది'' అంది అత్తగారు అస్పష్టంగా ఇంకా బెట్టు చేస్తూ

''ఒరే బుచ్చి, అమ్మ నగల సంగతి చెప్పవేంరా?''

''ఆర్నీ మాశావా! అదీ మర్చేపోయాను''

''నీకంతా మతిమరుపురా! రేపు పెళ్ళినాటికి హఠాత్తుగా వాళ్ళు మార్పించమంటే ఒక రోజులో అవుతుందా?''

అత్తగారికి బుచ్చిరాజు, చలపతి మాట్లాడుకునే దేవిటో సరిగా అర్థంకాక, కళ్ళజోడు సర్దుకుని నోరు సగం తెరిచి, ఎవరు మాట్లాడితే వాళ్ళకేసి తలతిప్పి చూస్తూ వింటోంది ఆవిడకి నగలు అనే మాట ఒక్కటే అర్థమయి అదే చెవిలో గింగురుమంటోంది

''ఏం లేదు అత్తయ్యగారూ! అమ్మ నగలు పాతిక కాసులున్నాయి అమ్మవి పాతకాలం నగలు కదా! ఫాషనుగా ఉండవు మీరు అనుమతిస్తే తిరిగి చేయిస్తాను అమ్మ నగలన్నీ దానివే కదా,'' అన్నాడు బుచ్చిరాజు

''ఎంతైనా ఒక్కతే చెల్లెలు కదా,'' వంతపాడేడు చలపతి

''కాదుమరీ'' అంది అత్తయ్యగారు ఆవిడ కూడా ఇంక బెట్టు చూపించలేకపోయింది

''ఈ కాలంలో ఇలాంటి అన్నగారినెక్కడా చూడలేదు,'' అని బుచ్చిరాజుకి ఓ సర్టిఫికేట్



# ధర్మపథం

- బులుసు వేంకటరమణయ్య

## పవిత్ర స్థలాలు—




మనదేశంలో అనేకమైన పవిత్ర స్థలాలు— నదులు, క్షేత్రాలు, మొదలైనవి ఉన్నవి ఆ ప్రదేశాలు దర్శించినా, నదులలో స్నానాలు చేసినా పాపాలు నశిస్తాయని, పుణ్యం లభిస్తుందనీ మనవారి దృఢ విశ్వాసం ఎన్ని శ్రమలకోర్చి అయినా అక్కడికి వెళ్ళి, అచటి విధులు నిర్వర్తించుకుని కృతార్థులవుతారు ఈ విధంగానే భగవదవతారమూర్తులయిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు మున్నగువారు ఆవతరించిన స్థలాలు, వారు సంచరించిన ప్రదేశాలు పరమ పవిత్రాలుగా భావింపబడుతున్నాయి పురాణేతిహాసాలనుబట్టి దేశంలోని కొన్ని ప్రదేశాలు మాత్రమే వారికి సంబంధించివున్నా పెక్కు ఇతర ప్రదేశాలతోకూడా వారికి సంబంధం కల్పించబడి, ఏవో స్థల పురాణాలు తయారయి, ఆయా స్థలాలకు ప్రాముఖ్యం చేకూర్చడం జరుగుతున్నది

శ్రీరాముడు వనవాసం కోసం అయోధ్యను విడిచి, గంగానదిని దాటి, చిత్రకూటంలో కొన్ని దినాలు ఉన్నాడు గదా! ఆ ప్రాంతాలు ఇప్పటి ఉత్తర ప్రదేశ్ కు చెందినవి ఆ తర్వాత అతడు దండకారణ్యం ప్రవేశించి పంచవటీ ప్రాంతంలో పర్ణశాలను నిర్మించుకుని, అక్కడనే నివసించాడు శూర్పణఖ ముక్కుచెవులు కోసిన స్థలమే అది! అది యిప్పుడు నాసికగా ప్రసిద్ధమయింది దండకారణ్యం మధ్య ప్రదేశపు దక్షిణ ప్రాంతం నుండి మహారాష్ట్రంలో చాలా వరకూ వ్యాపించి ఉన్నది నిజమైన పర్ణశాల పంచవటీ ప్రాంతందే! ఇతర ప్రదేశాలలో ఉన్న పర్ణశాలలు మొదలైనవి, తమ పవిత్రత కోసం, రామునితో సంబంధం కల్పించుకున్నవే! ఈ విధంగానే భారత, భాగవతాలలో చెప్పబడిన ప్రదేశాలకు కొన్నిటికి దక్షిణదేశంలోని కొన్ని ప్రదేశాలతో సంబంధం కల్పించబడి ఉన్నది పాండవులు దక్షిణ ప్రాంతానికి వచ్చినట్లు లేదు

ఇప్పటివారిలో కొందరు పై విషయాలనుబట్టి ఆయా ప్రాంతాల ఎట్ల నిరసన భావం చూపుతూ, అధిక్షేపించడం కానవస్తున్నది ఆయా ప్రాంతీయులు తమ తమ ప్రదేశాల ఆధిక్యాన్ని చూపడం కోసం స్థల పురాణాలను కల్పించి ఉండాలని గ్రహించాలేకాని, వాటిని నిరసించకూడదు సద్భావం కలవారికి ఆయా ప్రాంతాలు పవిత్రంగానే తోస్తాయి ★

# పాపం ఆంజనేయులు

మనస్ఫూర్తిగా ఇచ్చేసింది, నగల విషయం మాట్లాడి

''మళ్ళీ వారం తాంబూలాలు పుచ్చుకుందామా ?'' అన్నాడు బుచ్చిరాజు చేతులు కట్టుకుని

''శుభస్య శీఘ్రం,'' అంది అత్తగారు

''మరో మాట అత్తయ్యగారూ ''

ఇంకేమైనా బుచ్చిరాజు మర్చిపోయాడేమోనని ఆశగా కళ్ళజోడు సర్దుకుని చూసింది అత్తయ్యగారు

''నాకు కొంచెం జాతకాల పిచ్చి అబ్బాయి జాతకం ఒకసారి చూడాలనుంది అంతా నిశ్చయమైనట్లే కాని అదో ఫార్మాలిటీ '' అన్నాడు బుచ్చిరాజు

''ఒరే బుచ్చీ, నీకేమైనా పిచ్చా ? ఈ కాలంలో కూడా ఈ జాతకాలూ గాడిదగుడ్డూ ఏవిటి ?'' అని చలపతి బుచ్చిరాజుని మందలించబోతుంటే అత్తగారు అడ్డుపడింది,

''అదేవిటబ్బాయ్! అతని సంతృప్తి అతనిది దానికేవుందీ ? వెళ్ళగానే అబ్బాయి జాతకం పంపిస్తాను మరి ఆలస్యం చేసుకోవద్దు,'' అని దారితీసింది అత్తయ్యగారు

నాలుగు రోజుల్లో ప్రత్యేకంగా తయారు చేయించబడిన పెళ్ళికొడుకు మహారాజయోగ జాతకం బుచ్చిరాజుకు అందింది వెంటనే బుచ్చిరాజు అత్తయ్యగారికి జవాబు వ్రాసి, పోష్టుచేసి చలపతితో అన్నాడు నవ్వుతూ—

''ఒరే చలపతీ, మనమ్మాయిని ఎవరైనా కళ్ళకద్దుకు చేసుకుంటారు కాని మనం వాళ్ళకు బాగా ఎక్కించి వదిలాం కనుక వాళ్ళు ఆ రేటుకి చస్తే దిగిరారు ఆ కోతిగాడికి అసలు పెళ్ళవుతుందా అని నా అనుమానం ''

రెండురోజుల తర్వాత ఆ ఉత్తరం అందుకున్న అత్తయ్యగారు ఆత్రతగా కవరు చింపి చదివింది

పెద్దలందరికీ అనేక వందనాలు చేసి బుచ్చిరాజు వ్రాసేదేమిటంటే—

''మీతో సంబంధం కలుపుకుంటున్నందుకు అతులితానంద మనస్కులమవుతున్న మామీద అబ్బాయి జాతకం పిడుగులా పడింది అమ్మాయి జాతకం, అబ్బాయి జాతకం పరిశీలించిన సిద్ధాంతిగారు ఇద్దరి జాతకాలూ కలవటం లేదనీ, ఈ పెళ్ళి జరిగితే ఇరువురు సుఖంగా నూరేళ్ళు జీవించరనీ అభిప్రాయ పడ్డారు కనుక అన్ని విధాల అనుకూలమైన మీ సంబంధం విడిచిపెడుతున్నందుకు విచారిస్తున్నాం ''

''ఎవడా సిద్ధాంతి? వాణ్ణి తగలెట్ట,'' అని బాంబులా పేలి గుండెలమీద చెయ్యివేసుకుని కుర్చీలో కూలిపోయారు అత్తయ్యగారు

పాతికవేల కట్నం, పాతిక కాసుల బంగారం, రెండెకరాల పొలం, స్కూటరు, అందినట్లే అంది, ఊరించి ఊరించి మాయమైపోయినందుకు ఆ ఇంట్లో ఎవరూ తిండితినలేదు ఓ వారం రోజులు

తర్వాత ఆరునెలల్లోనే బుచ్చిరాజు చెల్లెలికి పెళ్లి అయిపోయింది కాని అయిదేళ్లయినా ఆంజనేయులి కెళ్లి ఇంతవరకూ కాలేదు

ఏదైనా సంబంధం వస్తే వాళ్ళు అనే మొదటి మాటేవిటంటే—

''భీమవరం నుంచి బుచ్చిరాజు వాళ్ళు పాతికవేలూ, రెండెకరాలూ, పాతికకాసుల బంగారం, స్కూటరు ఇస్తామని వచ్చారు కారణాంతరాల వల్ల ఆ పెళ్ళి జరగలేదనుకోండి మీరెంతిస్తారు ?'' అని

వచ్చిన వాళ్ళు నవ్వుకుని తిరిగి వెళ్ళిపోతారు

పాపం! ఇంక ఆంజనేయులికి పెళ్ళవుతుందన్న ఆశ కూడాలేదు ★